Balaxi Pharmaceuticals Limited

August 04, 2023

To,
Listing Department,
National Stock Exchange of India Limited
Exchange Plaza, Plot No C-1, Block G, Bandra Kurla Complex,
Bandra (E), Mumbai – 400051

NSE Symbol: BALAXI

Dear Sir/Madam,

Subject: Newspaper Advertisement – Disclosure under Regulation 30 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

Pursuant to Regulation 30 and 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of newspaper advertisement published today i.e., August 04, 2023, regarding the financial results of the Company for the quarter ended June 30, 2023, as published in Business Standard (English) and Nava Telangana (Telugu) newspapers.

The aforesaid information is also being hosted on the Company's website at www.balaxipharma.in.

This is for your information and records.

Yours Faithfully,

For **Balaxi Pharmaceuticals Limited**

Udayan Shukla
Digitally signed by Udayan Shukla
Date: 2023.08.04 12:54:02 +05'30'

Udayan Shukla
(Company Secretary and Compliance Officer)
Membership No.: F11744

Encl: A/a

e BSE Limited website at www.bseindia.com and on the website of the Company

ase Agreement dated February 24, 2023 and Letter of Offer dated May 1, 2023 and ons 13(1) and 15(1) of the Securities and Exchange Board of India (Substantial 2011, as amended ("SEBI (SAST) Regulations") the Management as well as nged.

For, Yuranus Infrastructure Limited
Sd/-
Nitinbhai Govindbhai Patel
Additional Director
DIN: 06626646

September 2, 2023 to Friday, September 8, 2023 (both days inclusive) for the purpose of 31st AGM for the financial year 2022-23.

For detailed instructions pertaining to E-Voting, members may please refer Notes to the Notice of 31st AGM. Members facing any technical issue in login before / during the AGM can contact NSDL helpdesk by sending a request at **evoting@nsdl.com** or call at **Toll Free No.:** 022-4886 7000 and 022-2499 7000.

For **RISHI LASER LIMITED**
sd/-
Harshad Patel
Managing Director

Date : 03.08.2023
Place : Mumbai

Rameshwar Media

Balaxi Pharmaceuticals Limited

Registered Office: 3rd Floor, Maps Towers, Plot No.409, Road No. 81, Jubilee Hills, Phase-III, Hyderabad, Telangana, India - 500096.
CIN: L25191TG1942PLC121598
Phone: +91 40 23555300 | Email: info@balaxi.in | Website: www.balaxipharma.in

EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2023

(Rs. in Lakhs, unless specified)

Sl. No.	Particulars	STANDALONE				CONSOLIDATED			
		Quarter ended 30/06/2023 Unaudited	Quarter ended 31/03/2023 Audited	Quarter ended 30/06/2022 Unaudited	Year ended 31/03/2023 Audited	Quarter ended 30/06/2023 Unaudited	Quarter ended 31/03/2023 Audited	Quarter ended 30/06/2022 Unaudited	Year ended 31/03/2023 Audited
1.	Total Income from Operations	2,504.03	3,035.14	2,645.36	10,813.76	6,595.54	8,068.12	8,278.49	33,643.26
2.	Net profit/(loss) for the period (before tax, exceptional* and/or extraordinary items)	350.84	508.73	653.28	2,245.05	725.73	1,106.83	1,664.85	5,692.23
3.	Net profit/(loss) for the period before tax (after exceptional* and/or extraordinary items)	350.84	508.73	653.28	2,245.05	(3,941.21)	1,106.83	1,664.85	5,692.23
4.	Net profit/(loss) for the period after tax (after exceptional* and/or extraordinary items)	255.42	394.31	533.52	1,622.21	(4,134.3)	810.03	1,414.66	4,596.25
5.	Total Comprehensive Income for the period [Comprising profit/(loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	255.42	394.31	533.52	1,622.21	(3,621.81)	791.55	1,655.25	5,174.44
6.	Paid-up Equity Share Capital [Face value of Rs. 10 each]	1,023.02	1,018.13	1,000.00	1,018.13	1,023.02	1,000.00	1,000.00	1,018.13
7.	Reserves (excluding Revaluation Reserve) as per the Audited Balance Sheet of the previous year				7,162.83				16,240.16
8.	Earnings Per Share (of Rs.10/- each) 1. Basic (amount in Rs.) 2. Diluted (amount in Rs.)	2.50 2.47	3.90 3.83	5.34 5.34	16.17 16.02	(40.49) (39.93)	8.01 7.86	14.15 14.15	45.81 45.40

Notes:

a. The above is an extract of the detailed format of Financial Results for the quarter ended June 30, 2023, filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Statement of Unaudited Standalone and Consolidated Financial Results is available on the website of the Stock Exchange at www.nseindia.com (NSE) and on the Company's website at www.balaxipharma.in.

b. The above Unaudited Standalone and Consolidated Financial Results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meetings held on August 03, 2023. The said Financial Results are prepared in accordance with the Indian Accounting Standards (Ind AS) as prescribed under Section 133 of the Companies Act, 2013.

c. *With respect to the Consolidated Financial Results, During the quarter under review, the Angolan currency Kwanza underwent an unprecedented sharp depreciation, falling from 511.50 AOA/USD to 832.5 AOA/USD. Since the creditors in the books of Balaxi Angola are contracted in and due for settlement in USD, this has resulted in a loss on revaluation of 3.65bn AOA (INR 46.66 cr.) including unrealised loss of 3.46bn AOA(INR 44.35 cr.) as of June 30, 2023. The corresponding INR amount has been shown as an exceptional item in the profit and loss statement for the quarter. Balaxi Healthcare Angola has taken several price corrections during the quarter and inventories lying in the books (carried at historical cost as per conservative accounting principles) is now being sold at much higher prices.

Place: Hyderabad
Date: August 03, 2023

For and on behalf of Board of Directors,
Balaxi Pharmaceuticals Limited
Ashish Maheshwari
Managing Director
DIN: 01575984

కొత్త మెనూకు బడ్జెట్‌ను కేటాయించండి

అప్పటివరకూ పాతమెనూనే కొనసాగిస్తాం

- పెరిగిన వేతనాలు తక్షణమే ఇవ్వాలి
- మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి కొత్త మెనూకు సంబంధించిన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేటాయించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. అప్పటి వరకూ పాతమెనూనే కొనసాగించాలనీ, కార్మికులకు పెరిగిన వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరింది.

ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో విద్యా శాఖామంత్రి సబిత ఇంద్రారెడ్డికి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,201 మంది మధ్యాహ్న భోజన కార్మికులు వంట నిర్వహణలో పని చేస్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దని కోరారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో పోల్చితే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు విడుదల చేయాలనీ, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొత్త మెనూను (రాగి జావ, మిక్స్‌డ్ వెజిటబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ) పెట్టాలని పాఠశాలల్లో ఒత్తిడి చేయడం తగదని పేర్కొన్నారు. ఇప్పటివరకు వండిపెట్టిన వాటికే బిల్లులు రాలేదని వాపోయారు. కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించకుండా వండిపెట్టడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలనీ, అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుర్తింపు కార్డులను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి : జేవీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, సమాన పనికి సమాన వేతనమివ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 40 శాఖల్లో సుమారు 1,40,000 మంది పనిచేస్తున్నారనీ, సివిల్ సప్లయ్, రెవెన్యూ, విద్యాశాఖల్లో పని చేసే సిబ్బందికి రెన్యూవల్ చేయకపోవడం వల్ల నెలల తరబడి వారి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. జీవో నెంబర్ 60 విడుదలై రెండేండ్లు దాటుతున్నా నేటికీ అనేక శాఖల్లో అమలుకు నోచుకోవడం లేదన్నారు. 20 ఏండ్ల నుంచి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు యూనివర్సిటీలు, వైద్యారోగ్య, గ్రామ పంచాయతీ, కేంద్ర - రాష్ట్ర పథకాల్లో పనిచేసేవారినీ, ఆయా శాఖల్లో ఏజెన్సీల ద్వారా రిక్రూట్ చేసిన ఉద్యోగులతో సహా అందర్నీ పిఆర్‌సి జీఓ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు.

పాలిటెక్నిక్ కళాశాల్లో పనిచేసే 200 మంది నాన్‌టీచింగ్ సిబ్బందిని వెంటనే రెన్యూవల్ చేయాలని కోరారు. టెర్మినేట్ చేసిన 23 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనంతో పాటు డీఏ, హెచ్‌ఆర్‌ఏ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా మొదటి వారంలో జీతాలు చెల్లించేలా చూడాలని సీఎస్‌ను కోరారు. పెండింగ్ వేతన బకాయిలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సర్వీస్‌ను పరిగణలోకి తీసుకొని రెగ్యులరైజ్ చేయాలని సీఎస్‌ను కోరారు.

అవయవదానంతో మరణించి జీవించే అవకాశం

దేశంలోనే తొలి స్థానంలో రాష్ట్రం : వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

- అవయవదాతల కుటుంబీకులకు సన్మానం

నవతెలంగాణ-కల్చరల్

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి శరీర అవయవాలు ఎనిమిది మందికి ప్రాణం పోస్తాయని ఆ రకంగా మరణించి కూడా జీవించే అవకాశం అవయవ దానంతో సాధ్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అవయవ దానం పట్ల కొందరిలో ఇంకా అపోహలు, మూఢ నమ్మకాలు ఉన్నాయని, కానీ ఎలాంటి సంశయం అవసరం లేదని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వ జీవన్‌దాన్ నిర్వహణలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవం కార్యక్రమం గురువారం హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవ దాతల కుటుంబ సభ్యులు 105 మందిని మంత్రి సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో ఉందని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందన్నారు. అధిక ధూమపానం, మద్యపానం వల్ల లివర్, కిడ్నీ, సమస్యలు వస్తాయని చెప్పారు. జీవన శైలిలో యోగ, శారీరక వ్యాయామం వల్ల రక్తపోటు, చెక్కర వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని, శరీరాన్ని, గుండెను కాపాడుకోవచ్చని అన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ఏ అనారోగ్య సమస్యకైనా ప్రభుత్వ వైద్యశాలలో ఉత్తమ చికిత్స లభిస్తుందని తెలిపారు. వైద్యవిద్య డైరెక్టర్ డాక్టర్ కె.రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం ఉచితంగా కిడ్నీ, లివర్, హార్ట్, లంగ్స్ అవయవ మార్పిడికి అనుమతిచ్చిందన్నారు. అవయవ మార్పిడిపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు జీవన్ దాన్ ద్వారా చేపట్టామని తెలిపారు. 2013 నుంచి ఇప్పటి వరకు 4829 వివిధ అవయవాల మార్పిడి జరిగిందని వివరించారు. వివిధ అవయవ మార్పిడీల కోసం 3089 మంది వేచి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ వాణీదేవి, కార్పొరేటర్ విజయారెడ్డి, ఉస్మానియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్, గాంధీ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల మనుగడపై చర్చించండి

- మండలి చైర్మెన్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలి సమావేశాల్లో పాఠశాలల మనుగడపై చర్చించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, చీఫ్‌విప్ భానుప్రసాదరావును గురువారం కలిసి లేఖ సమర్పించానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలల మనుగడ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని సూచించారు. రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), ఇతర విద్యాసంస్థలు, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులకు ఆర్టికల్ 39 ప్రకారం కనీస వేతనాల చెల్లింపుపై చర్యలు చేపట్టాలని కోరారు.

రేషన్ డీలర్ల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

మంత్రి గంగుల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన రేషన్ డీలర్ల జేఏసీ ప్రతినిధులతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రతినిధులు మాట్లాడుతూ రేషన్ పోర్టబులిటీ తదితర కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయాన్ని కోల్పోయారని తెలిపారు. వారికి గౌరవప్రదమైన కమిషన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ, మున్సిపల్, కార్పోరేషన్ పరిధిల్లో ని రేషన్ డీలర్లకు సమ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- జీవో 98ని సవరిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలి : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్సైజ్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలనీ, అందులో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా విడుదల చేసిన జీవో 98ని సవరించి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం గౌడ కులస్తులకు 15 శాతం, ఎస్సీ 10 శాతం ,ఎస్టీ 5 శాతం షాపులు కేటాయించాలని ప్రభుత్వం పేర్కొన్నట్టు తెలిపారు. దీనిలో ఎక్కడ కూడా వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని పేర్కొనలేదనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వారికి ఐదు శాతం కేటాయించాలని విడుదల చేసిన జీవో 1కి ఇది భిన్నంగా ఉందని తెలిపారు. ఆ రకంగా మద్యం పాలసీ వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు.

మా సేవలను క్రమబద్ధీకరించాలి

- మత్స్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నామనీ, తమ సేవలను క్రమబద్ధీకరించాలని మత్స్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని మత్స్యభవన్ ముందు కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేశ్ నాయకత్వంలో ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేండ్లుగా సేవలందిస్తున్నట్టు తెలిపారు.

ప్రత్యామ్నాయ ఆర్థిక ప్రణాళికలు రూపొందించాలి

- ప్రతిపక్షాలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి :ఎస్వీకే వెబినార్‌లో ఆర్థికరంగ విశ్లేషకులు డీ పాపారావు


నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దోపిడీ ఆర్థిక విధానాలకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందని ప్రముఖ ఆర్థికరంగ విశ్లేషకులు డీ పాపారావు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో అలాంటి చర్చ జరిగినప్పుడే చైతన్యవంతులు అవుతారనీ, ఆ బాధ్యతల్ని ప్రతిపక్ష రాజకీయపార్టీలు తీసుకోవాలని సూచించారు. గురువారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'ప్రయివేటు రంగానికి గనులు, ఖనిజాలు పార్లమెంటు ఆమోదం-పర్యవసానాలు' అంశంపై జరిగిన వెబినార్‌లో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు మణిపూర్ సంక్షోభంపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న తరుణంలో, దాన్ని అవకాశంగా తీసుకొని కేంద్రం ఈ బిల్లును మూజువాణీ ఓటుతో ఆమోదించుకున్నదని తెలిపారు. దేశానికి, దేశ ప్రజలకు అత్యంత ప్రమాదకరమైన లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్పీజీ)ని కేంద్ర ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నదని తెలిపారు. దేశంలో ఇప్పటికే 95 రకాల మినరల్స్ ఉంటే, వాటిని లైసెన్స్ కాలంలో సక్రమంగా వినియోగించుకోలేకపోయామనే వాదనలు వస్తున్నాయని చెప్పారు. జాతీయ భద్రత కోసం ఈ ఖనిజాలను ప్రభుత్వమే వినియోగించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో బ్యాటరీల తయారీకి వినియోగించే ఖనిజాలను ప్రైవేటుకు అప్పగించారు. అయితే ఇవి ఎంతమాత్రం స్వదేశీ విధానాలు కావన్నారు. పైగా స్వదేశంలోని చిన్న మధ్య తరగతి పారిశ్రామిక విధానాలపై తీవ్రంగా దెబ్బతీస్తున్నారని విశ్లేషించారు. కేవలం అదానీ, అంబానీలను మాత్రమే పోషిస్తున్నారని చెప్పారు. అదానీకి ఆస్ట్రేలియా నుంచి బొగ్గు గనులు ఇప్పించేందుకు స్వయంగా ప్రధానమంత్రి ఎస్బీఐ ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆర్థికవనరులను, దేశసంపదను కొల్లగొట్టి కొల్లగొట్టి, అప్పగించడం కోసం కేంద్ర ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రయివేటురంగం పర్యావరణాన్ని పట్టించుకోదనీ, దానికి కేవలం లాభాలు మాత్రమే కావాలన్నారు. ప్రపంచం గ్లోబల్ వార్మింగ్ దశ నుంచి గ్లోబల్ బాయిలింగ్ దశకు చేరుకున్నట్టు ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని తెలిపారు. దేశంలోకి కొత్త తరహా పరిశ్రమలు, పెట్టుబడులు రావడం పెరిగిందని చెప్పారు. ఖనిజ సంపద అధికంగా ఉన్న ఆఫ్రికా దేశాల్లో మైనింగ్ మాఫియా విజృంభిస్తున్నదనీ, ఆకలి, దారిద్య్రంతో అక్కడి ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. అమెరికా వంటి దేశంలో ప్రపంచ మార్కెట్ విధానం వెళ్లిపోయి, పారిశ్రామిక విధానాలు అమల్లోకి వస్తున్నాయనీ, చైనాతో పోటీని తట్టుకొని నిలబడాలంటే అమెరికాకు అది అవసరమని విశ్లేషించారు. ప్రజా సంక్షేమంలో ప్రభుత్వ పాత్ర పెరగాలని అభివృద్ధి చెందిన దేశాల్లో డిమాండ్లు ముందుకొస్తున్నాయని చెప్పారు. సోవియట్ యూనియన్‌లోని ప్లానింగ్ విధానం ఇప్పుడు ప్రపంచానికి అవసరం అనీ, ఆర్థికవేత్తలు దీనిపై దృష్టి పెట్టాలని 'మింట్' పత్రిక పేర్కొందని ఉదహరించారు. హిమాలయాల్లో మంచు కరిగిపోయి, తీవ్రమైన పర్యావరణ విఘాతం జరుగుతున్న సమయంలో గనుల్ని ప్రయివేటుకు అప్పగించడం పెను ప్రమాదాలను సూచిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.